# పాచిక

ఆమె య్యావన సంపద కదలుతూ వుండగా టబ్‌లో స్నానం చేస్తూ వుంది లోషన్ కలిపిన నీటిలో. ఆ జవ్వని మరీ సుకుమారి.

పచ్చని శరీరంపై నీటి తుంపరలు మిట్ట తామరపై బడ్డ నీటి బిందువుల వలె బంగారు కాంతులీనుతున్నాయి. ఆమె వయసు కు తగ్గ శరీరంతో ఆకర్షణీయుంగా వుంది. స్నానం చేసి, నెమ్మది నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ గది లోనికి వెళ్ళినది. ఆమె వాడిన మంచిగంధపు సబ్బు గది అంతా పరిమళము వెదజల్లినది. కురులకు సుగంధ లేపనం దట్టించినదో ఏమో! ఆ పరిమళం గదిలో నిలిచియున్నది. ఒళ్ళు తుడుచు కుని, దుస్తులు వేసుకుని, తలకు చుట్టిన టవలు తీసి, కురులను పాయలుగా చేయుచు ఫ్యాన్ ఆన్ చేసినది. ఆ వల్లని గాలి హాయి గొలిపినది.

దేవతా కన్య అక్కడ కూర్చు న్నది అనిపిస్తుంది. అంతటి అందం ఆమెది.

ఆమె నటీమణి. నాటకాలలో నటిస్తూ జీవనం సాగిస్తున్నది. సాదా సీదా బట్టలలోనే ఎంతో మెరిసి పోతూ వుంది. ఇపుడు ఆమె ఏది చెపితే అది చెయ్యడానికి క్యూలో నిలబడతారు పురుష పుంగ వులు.

కానీ, చెప్పడానికి ఏముంది. తండ్రి లేదు, తల్లికి



పుట్టి ఎక్కడో పెరిగింది. ఎవరో పెట్టిన పేరు రామతీర్థం. ముద్దుగా 'తీర్థా' అంటారు అందరూ. నేతి బీరకాయలోని నేతిలా ఆమె బ్రతుకుకు అది సరిపడలేదు. జీవితం వడ్డించిన విస్తరిలాంటిది ఏ ఒక్కరికో. ఆమె బ్రతకడం కోసం అనేక ప్రయత్నాలు చేసింది. ఏ ఒక్కటి ఫలించలేదు. చివరకు ఈ వృత్తిలో స్థిరపడింది. ఆ నాటకాలకు సరియైన ప్రోత్సాహం లేక ఆ రంగమే మూలన పడే స్థితి వచ్చింది సినిమాల వలన. 'పాపం సినిమాలకు వెళ్ళ కూడదా! ప్రయత్నించకూడదా సినిమాలలో!' అనుకొనవచ్చు. తినడానికే సంపాదించలేని పరిస్థితి అయ్యె మరి. అప్పటికే ప్రయత్నించి విఫలురాలయింది. జీవితంలోనే నటించడం ప్రారంభించింది. ఇది చాలా ప్రమాదంతో కూడిన వృత్తి. బ్రతుకుతెరువు కోసం మనిషి ఎంతటి హీన స్థితికి దిగజారుతాడో మరి. బ్రతకడం కోసం మనిషి ప్రయత్నం, ఆ బ్రతుకులోని తీపి అలాంటిది.

* * *

అది నగరానికి నడిబొడ్డున వ్యాపార కూడలిలో వున్న నాలుగు పోర్షన్ల బిల్డింగు. చుట్టూ అన్నీ షాపులు. కానీ ఈ ఒక్క కాంపౌండ్‌కే ఎటువంటి షాపులు లేవు. కాంపౌండ్ వాల్ చుట్టూ వుంది. అంత పెద్ద వ్యాపార కూడలిలో మధ్య వెయ్యి గజాల స్థలం చుట్టూ ఎటువంటి షాపులూ లేకపోవడం విచిత్రం. ఆ బిల్డింగులో నాలుగు పోర్షన్లు అద్దెకు ఇవ్వబడినవి. అది తూర్పు, దక్షిణం, ఉత్తరం మూడు రోడ్లు కలిసిన కూడలి. తూర్పు ముఖంగా వుంది ఇల్లు. దక్షిణంవైపు కక్కసు దొడ్లు, ఉత్తరపు వైపున నీళ్ళపంపు వున్నాయి. దక్షిణపు వైపున వున్న రెండు పోర్షన్లవారు పంపునీళ్ళకొరకు ఉత్తరం వైపుకు వెళ్ళాలి. ఉత్తరంవైపున వున్న రెండు పోర్షన్ల వారు కాలకృత్యాలు నెరవేర్చుకోవడానికి దక్షిణంవైపుకు వెళ్ళాలి. ఇది ఆ బిల్డింగు స్థితి. ఈ నాలుగు పోర్షన్లలో నివసిస్తున్న నాలుగు కుటుంబాలను నమ్ముకుని బ్రతుకుతున్న సీతాలుకు మొన్న ఈ మధ్యనే పెండ్లి అయింది. అది అత్తవారింటికి వెళ్ళిపోయింది. ఇపుడు ఆ నాలుగు పోర్షన్లలో నివసిస్తున్న కుటుంబాలకు పని మనిషి కావలసి వచ్చింది.



మువ్వా
ఉదయ
శంకరరెడ్డి

* * *

ఎవరో తెలిసినవాళ్ళు చెప్పగా అచ్చమ్మ అనే పని మనిషిని పెట్టుకున్నారు వాళ్ళు. అప్పటికి అచ్చమ్మను సవాలక్ష ప్రశ్నలు వేశారు. ఆమెకు వెనుక, ముందు ఎవరు లేరని తెలిసిన తరువాతే పనిలోకి తీసుకున్నారు. మంచి అందగత్తె ఆమె. అచ్చమ్మ పనిలో చేరి నాలుగు నెలలు గడిచిపోయింది.

ఆ తరువాత అనుకోని సంఘటన ఒకటి జరిగింది. ఆ నాలుగు కుటుంబాలలో ఒక కుటుంబం పెద్ద అయిన వెంకట్రావు భార్య పుట్టింటికి వెళ్ళింది ఏదో పని మీద. ఆ రెండవ రోజు మిగిలిన ఇళ్ళల్లో పనిచేసుకుని, వెంకట్రావు ఇంట్లో పనిచేసి చివరగా ఇల్లు ఊడవడానికి చీపురు తీసుకుని ఇంట్లోకి వచ్చింది అచ్చమ్మ. ఆ అవకాశం కోసమే ఎదురుచూస్తున్న వెంకట్రావు అచ్చమ్మను వెంటనే దగ్గరకు లాక్కుని ముద్దు పెట్టుకున్నాడు. అంతటి అందగత్తె పరిష్వంగంలో అన్ని మరిచిపోయాడు. ఆమె ఎదురు చెప్పలేదు. ఇక తన రొట్టె విరిగి నేతిలో పడిందనుకున్నాడు. ఆమె పని మనిషి కాదు, ఏ జన్మలోనో, ఏ మునీశ్వరుని వలననో శాపగ్రస్త అయి వుంటుందని, అందువలననే తన ఇంటికి ఇలా వచ్చిందని, ఏ దేవకన్యో అయి వుండవచ్చునని భావించాడు. 'తా మెచ్చింది రంభ, తా దిగింది గంగ'. నిజమే మరి. ఇపుడు ఆమె కోసం ఏమి చెయ్యడానికైనా సిద్ధంగా వున్నాడు. రెండవ రోజు వారి కలయిక ఒక ఎ.సి. హోటల్లో జరిగినది-

ఇద్దరిలోను ఎటువంటి సంకోచము లేదు. అన్ని విషయాలు మనసు విప్పి మాట్లాడుకున్నారు.

"నిన్ను నేను పెండ్లి చేసుకుంటాను" అన్నాడు వెంకట్రావు.

"నాకు పెళ్ళంటే ఇష్టం లే"దని తెగేసి చెప్పింది అచ్చమ్మ.

"అయితే నన్ను ఏం చేయమని అంటావు?"

"నేను నీకు ఇక్కడ పరిచయం కాకుండా మరో చోట పరిచయం అయి వుంటే, ఏదైనా చేసేదాన్ని. కాని ఇపుడు నా వల్ల కాదు" నిర్లిప్తంగా అంది.

"నీ కోసం ఏమి చెయ్యడానికైనా సిద్ధమే" అన్నాడు అతను.

"........"

కాసేపు మౌనం వారిద్దరి మధ్య రాజ్యమేలింది.

ఇద్దరి మధ్య గాఢమైన అనురాగం ఏర్పడింది ఆ కొద్ది సమయంలోనే. అది భ్రమ.

"ఆ ఇల్లు ఖాళీ చేసి వేరే ఇల్లు తీసుకొనగలవా?" ఆమె ప్రశ్న.

"నీ కోసం ఏదైనా చేస్తాను. కానీ, ఆ ఇల్లు..." అతని నిస్సహాయత.

"ఆ, ఏమీ లేదు. ఆ ఇల్లు ఖాళీ చేస్తే నీవు ఎక్కడ వున్నా అక్కడే నేను నేరుగా పరిచయం అవుతాను. అపుడు నాకు ఎలాంటి ఆలోచన వుండదు. అందుకే ఆ ఇల్లు..." ఆమె వివరించింది.

"ఆ ఇంటి విషయంలో కొన్ని క్లిష్ట పరిస్థితులలో నేను ఇరుక్కున్నాను. అందువలన..." అతను ఇరకాటంతో చెప్పాడు.

"అయితే ఓ పనిమనిషికి లొంగిపోయాడనే నింద నీకు నేను తేదలచుకోలేదు. ఇక నా విషయం ఆలోచించకు" అంటూ చర్రున లేచింది ఆమె.

కోరిక బలమైనది. అందుకే మనిషి దానికి బానిసైపోతున్నాడు. వెంకట్రావు విషయంలో అదే జరిగింది.

ఆ రెండవ రోజే వేరే ఇంటిని అద్దెకు తీసుకుని ఆ ఇంటిలో చేరిపోయాడు వున్న ఇంటిని ఖాళీ చేసి.

ఇల్లు ఖాళీచేసిన తరువాత రెండు రోజులకు-

ఆమె అందంతో విందు చేసుకున్నాడు వెంకట్రావు. తరువాత అతని ముఖం చూడలేదు ఆమె.

* * * *

నెల రోజుల లోపలే మరో పోర్షనులో వున్న శంకరరావు ఆ బిల్డింగులోని తన పోర్షను ఖాళీ చేశాడు. ఆ

> "తిన్న యింటి వాసాలు లెక్కపెట్టిన అతి పాత కథకు ఇది సరికొత్త ముగింపు"

రోజా శంకర్రావు అచ్చమ్మ శరీరంలోని అణువణువు తెలుసుకున్నాడు.

* * *

దక్షిణపు వైపు చివరి భాగంలో, ఉత్తరపు వైపు చివరి భాగంలో మాత్రమే వున్నారు, వెంకటరమణయ్య, మోహన్‌లు. వాళ్ళు కొంచెం పట్టుదల కలవాళ్ళు. కాని, వారి కుటుంబ స్త్రీలలో వెంకటరమణయ్య భార్య కాస్త చెప్పుడు మాటలు వినే రకం. ఆ బిల్డింగులో మధ్య రెండు పోర్షన్లకు తాళాలు వేయబడినవి. వెంకటరమణయ్య, మోహన్‌లు వున్న పోర్షన్ల మధ్య దూరం పెరిగిపోయినది. అలాగే వాళ్ళ మధ్య భేదాభిప్రాయాలు పొడసూపినాయి. అంతకు ముందు నాలుగు కుటుంబాలు హాయిగా కలిసికట్టుగా జీవనం సాగించాయి. ఇపుడు రెండు కుటుంబాల మధ్య నిప్పుగడ్డి వేస్తే భగ్గుమంటుంది. దానికి తోడు ఇంకా 'ఆజ్యం' పోసింది అచ్చమ్మ. మోహన్ కుటుంబంవారు ఈ స్థితిని భరించలేక వేరే ఇంటిని అద్దెకు తీసుకుని ఆ బిల్డింగ్‌లో వాళ్ళ పోర్షన్ కూడా ఖాళీ చేశారు. ఇక మిగిలింది వెంకటరమణయ్య

అపుడు తెలిసివచ్చింది ఆయన భార్యకు ఒంటరితనం అంటే ఏమిటో. పది గంటల తరువాత ఎవరూ ఇంట్లో వుండరు. పిల్లలు స్కూలుకు, భర్త ఆఫీసుకు వెళ్తారాయె. బిక్కు బిక్కుమంటూ తను ఒక్కతే ఇంట్లో వుంటుంది. భర్తతో రోజూ చెప్తూనే వుంది 'ఏదో భయం వేస్తున్నది' అని. కానీ ఆ మహానుభావుడు పట్టించుకోడాయె. లంకంత ఇల్లు. ఒంటరితనం. ఎపుడు చుట్టూ జనసందోహం. ఒక రోజు ఆమె భయపడిన విధంగానే జరిగింది. ఆమె నిద్రపోతూ వుండగా పట్టపగలు ఇంటిని దోచారు దొంగలు. వెంకటరమణయ్య సంపాదించినదంతయు పోయింది. పోలీసు రిపోర్టు ఇచ్చి ఆ ఇంటికి ఏదో శని పట్టినదని తిట్టుకుంటూ ఖాళీ చేశాడు వెంకట రమణయ్య.

అలా ఆ ఇల్లు మొత్తం ఖాళీ చేయబడి ఇంటి యజమానికి అప్పగించబడినది.

* * *


ఆ మహాపట్నంలో ఖరీదయిన ఎ.సి. హోటల్లోని రూములోని స్నానాల గదిలోని టబ్‌లో స్నానం చేస్తూ వుంది అందాలరాశి అచ్చమమ్మ ఉరఫ్ తీర్థా. అపుడే కాలింగ్ బెల్ మోగింది. టవల్ చుట్టుకుని వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా కాంట్రాక్టర్ రామలింగం. ఇద్దరూ లోపలికి దారి తీశారు. సోఫాలో కూర్చుని ఆమెకు ఏభైవేల రూపాయిలకు డి.డి. ఇచ్చినాడు. ఈ ఊరు వచ్చిన మొదటి రోజు అదే హోటల్లో అదే రూమ్‌లో అతను కలిసి తను చేయవలసిన పని చెప్పి వెళ్ళిపోయాడు. తాను పని ముగించుకుని వచ్చిన తరువాత మళ్ళీ అక్కడే కలుసుకున్నారు వారు. ఇప్పుడు వివరంగా విషయం చెప్పాడు-

"ఒక సంవత్సరం క్రితం ఆ సెంటరులోని బిల్డింగును ఎం.ఎల్.ఎ. కొండ్రలావు కొన్నారు గజం వెయ్యి రూపాయిల చొప్పున. కాని పదిహేను సంవత్సరాలుగా ఆ ఇంట్లో నివాసమేర్పరచుకున్న ఈ నలుగురు ఇల్లు ఖాళీ చేయక కోర్టుకు వెళ్ళారు. కొండ్రలావు లక్ష రూపాయిలు ఇవ్వచూపారు. వాళ్ళు ఒప్పుకోలేదు. ఇక లాభం లేదని ఆ లక్ష రూపాయిలు పెట్టి ఆ ఇల్లు ఖాళీ చేయించమని నన్ను పురమాయించారు. నేను నిన్ను మద్రాసునుంచి పిలిపించి నీ ద్వారా ఖాళీ చేయించాను. అందుకే నాకు ఏభై వేలు, నీకు ఏభై వేలు" అన్నాడు లింగం. మళ్ళీనయినా సినిమాలలో ఛాన్సు తగలకపోతుందా అని మద్రాసు బయలుదేరింది తీర్థా.

* * *

మహా నగరాలలో ఇటువంటి జీర్ణావస్థలో వున్న మేడలు అనేకం వున్నాయి. వాటిలో అద్దె లేకుండా హాయిగా వుంటున్న కోర్టు పక్షులు అనేకమంది వుంటున్నారు. వారి చేతుల్లో చిక్కి బాధపడుతున్న ఇంటి యజమానులకు ఈ చిరు కథ అంకితం.

●




రామోజీగుడా, లక్ష్మీజీగుడా నేషనల్ హైవేకి చెరొకవైపు వున్న రెండు గ్రామాలు.

రెండు పంచాయతీ ఆఫీసులూ ఒకదానికొకటి కనుచూపుమేరలో వుంటాయి. ఉనికిలోను, పేరులోను వున్న సామీప్యం పాలకవర్గాల మధ్య లేదు. ఇద్దరు గ్రామాధ్యక్షులూ రెండు విభిన్న పార్టీలకు చెందినవాళ్ళు.

స్పర్థలూ, వైషమ్యాలతో పచ్చగడ్డి వేస్తే భగ్గున మండే వాతావరణం. ఈ పాలకులు జరిపే కార్యక్రమాలు అందరికీ తెలిసినంతవరకు రెండే.

పంద్రాగస్టునాడూ, ఛబ్బీస్ జనవరి రోజునా జెండా ఎగరవెయ్యడం. మిగతా రోజుల్లో వారి వారి బలాలు స్థిరపరచుకోవడం, ప్రదర్శించుకోవడంతోనే సరిపోతుంది.

ఒక పంద్రాగస్టు రోజు రామోజీగుడా పంచాయతీ ఆఫీసు ముందు జెండా వందన సమయంలో నేనక్కడ నిలబడి వున్నాను. గ్రామాధ్యక్షుడు జెండా

**1988 వినాయక చవితి కాలం దాటని కథల పోటీలో రు. 75/-లు గెల్చుకున్న కథ**

ఎగరవేశాక 'జనగణమన...' పాడుతున్నారు. నాకు దగ్గరలోనే సుమారు ఏడేళ్ళ కుర్రవాడు వాడి నాయనతో నసుగుతున్నాడు. "నాయనా- ఉల్టా చేసిన్రు. మా ఇస్కూల్ల ఇట్ల జెయ్యరు" అంటున్నాడు.

వినే సహనం లేని వాడి నాయన "ఊకో- మిఠాయి జెర్రసేపయినాక, ఇప్పడియ్యరు" అని కసురుకుంటున్నాడు. ఆ కుర్రవాడి మాటలకు నాకేదో స్ఫురించి ఎగురుతున్న జెండా చూశాను.

ఆకుపచ్చ రంగు మీదకు పోయి ఉల్టాగా ఎగురుతోంది. అప్రయత్నంగా లక్ష్మీజీగుడా ఆఫీసువేపు చూశాను. ఆ జెండా సవ్యంగా ఎగురుతోంది.

క్రిందటి సాయంత్రం వానవల్ల ఒకటి రెండు పరుగు పందాలు ఆగిపోయాయి. అవి జరిపి, తర్వాత బహుమతులూ, స్వీట్లూ పిల్లలకు పంచే ప్రయత్నం జరుగుతోంది. ఆ హడావుడిలో పడ్డ కుర్రాడు వాడి మనసులోని సమస్యను మరిచాడు. ఎగురుతున్న పతాకాన్ని సవరించాలంటే క్రిందకు దించి మళ్ళా ఎగురవేయక తప్పదు. ప్రత్యర్థుల దృష్టి నాకర్షించక తప్పదు. పత్రికలో ప్రముఖంగా ఈ వార్త చోటు చేసుకోక తప్పదు. ఆ అప్రతిష్ఠను రామోజీగుడా పాలకులు సహించలేని పరిస్థితి.

ఆ కారణంగా తప్పు ఎలా జరిగినా, ఎత్తిచూపించినవాడి మీద కోపం మళ్ళక తప్పదు. ఇలా సతమతమై ఊరుకున్నాను.

ఆశ్చర్యమేమిటంటే ఆ విషయం ఆ చిన్న కుర్రవాడికీ, వాడి సణుగుడు వల్ల నాకూ తప్ప ఇంకో వ్యక్తికి పట్టకుండా జెండా హాయిగా ఎగిరింది. ఒక పరుగు పందెంలో ఆ చిన్న వెధవాయ్ మూడవ స్థానంలో వచ్చాడు. వాళ్ళు రెండే బహుమతులు ప్రకటించారు. నేను కలగజేసుకుని నా తరఫున ఒక ప్రత్యేక బహుమతిని ప్రకటించేటట్టు అక్కడ పెద్దలతో ఒప్పించాను. ఆ పిల్లవాడి మొహం ఆనందంతో వికసించింది.

ఆ రాత్రి నిద్రించే వేళ ఒక వింత ప్రశ్న మనసులో రేగి నన్ను నిలదీసింది. "ప్రత్యేక బహుమతి కుర్రవాడి పరుగులో ప్రతిభకా? లేక వాడి పరిశీలన శక్తికా!" అన్నదే ఆ ప్రశ్న.

"ఆ రెండింటికీ మించిన (నాలో లేని) గుణ విశేషానికి" అని జవాబు చెప్పుకున్నాను.

ఎదురుగా కనిపిస్తున్న అవలక్షణాన్ని చూస్తూ నోరైనా మెదపలేని పిరికితనం నాది. చూసిన పొరపాటును పైకి అనకుండా వుండలేని నిజాయితీ వాడిది. మనస్సెందుకో తేలికపడింది. నిద్ర నన్ను జయించింది.

—గిడుగు రాజేశ్వరరావు